క్లుప్తంగా

సర్కార్ భూములను కాపాడాలి

హసన్‌పర్తి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సర్కార్ భూములను కాపాడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గుమ్మడి రాములు కోరారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ చల్లా ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అశోక్, రజిత, సుచేందర్, సుమన్, మౌనిక, సురేందర్, స్వరూప పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

విద్యారణ్యపురి : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మొక్కలను నాటుదామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యోగా ట్రైనర్ శ్రీనివాస్, రోహిణి, అమరావతి, సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అనంత్, తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌వైజ్ నోటిఫికేషన్ ఇవ్వాలి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో థియరీ, ప్రాక్టికల్స్ విద్యాబోధనకు పేపర్‌వైజ్‌గా అధ్యాపకుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వాలని పలు సంఘాల బాధ్యులు మంగళవారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంను కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ నాయకులు మట్టెడ కుమార్, డీఎస్‌పీ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్, ఎస్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయి, శంకర్ పాల్గొన్నారు.

చిన్నవడ్డేపల్లి చెరువును పరిశీలించిన ఏఎస్పీ



రామన్నపేట/ఖిలావరంగల్ : వరంగల్ చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సు చెరువు వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని వరంగల్ ఏఎస్పీ నగరాలే శుభం ప్రకాశ్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇతర విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. తనిఖీల్లో ఇంతేజార్ గంజ్ సీఐ ఎంఏ షుకూర్, ట్రాఫిక్ సీఐ సుజాత, మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్, కార్పొరేటర్ మరుపల్లి రవి, ఏఈ సుకృత,వర్క్ ఇన్‌స్పెక్టర్ గుమ్మడి సుధాకర్,బోరిగెం సాయి తేజ్ నరిగే శ్రీనివాసు,జవాన్లు, పాల్గొన్నారు

మడికొండ : వినాయక నిమజ్జన ఏర్పాట్లను కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి మంగళవారం మడికొండలోని సల్ల చెరువును, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక సీఐ కిషన్‌తో పాటు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, శానిటేషన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై రాంమోహన్, రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

'మెపా' జిల్లా యువజన విభాగం ఎన్నిక




అధ్యక్ష,కార్యదర్శులు సాగర్, దేవేందర్

హన్మకొండ: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా), తెలంగాణ అనుబంధ యువజన విభాగం హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. హనుమకొండలోని రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా గోనెల సాగర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గోనెల దేవేందర్ ముదిరాజ్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా పిట్టల దినేష్, బాలబోయిన సంతోష్, ఆర్థిక కార్యదర్శిగా గోనెల సాయిరాజ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాజీపేట: ఎంజీఎం ఆస్పత్రిలో రెండు వారాలుగా తీవ్ర అస్వస్థతో బాధపడుతూ చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు 17న కాజీపేట వాటర్‌ట్యాంక్ ఎదుట గుర్తుతెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించగా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స తీసుకుంటున్న సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మంగళవారం తుది శ్వాస విడిచినట్లు చెప్పారు. మృతదేహాన్ని మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం భద్రపర్చినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే 87126-85122, 87125-84495 ఫోన్ చేయాలని కోరారు.

అరుస్తూ.. కరుస్తున్నాయి

- శంభులింగేశ్వరస్వామి గుడిలో తిష్టవేసిన కుక్కలు
- చోద్యం చూస్తున్న ఆలయ పూజారి
- పట్టించుకోని అధికారులు



శంభునిగుడి ప్రధానద్వారం వద్ద తిష్టవేసిన వీధికుక్కలు

ఖిలా వరంగల్ : చారిత్రక ప్రసిద్ధి చెందిన కాకతీయ రాజధాని మధ్యకోటలోని స్వయం భూ శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాయంలో వీధికుక్కలు తిష్టవేశాయి. దర్శనానికి వచ్చే భక్తులకుపై కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజుకావడంతో ఉదయాన్నే స్వామివారి దర్శనానికి భక్తులు తరలిరాగా.. ప్రధాన ద్వారానికి అడ్డంగా వీధి కుక్కలు పడుకుంటున్నాయి. మరికొన్ని కుక్కలు అరుస్తూ మీదకు దూకేందుకు చూస్తున్నాయని భక్తులు వాపోతున్నారు. దీంతో భయాందోళన చెందిన భక్తులు దైవదర్శనానికి వెళ్లేందుకు జంకుతున్నారు. ఆలయంపై దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడంతో ఆలయ పూజారి ఇష్టారాజ్యమైందని భక్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ఆలయం అపరిశుభ్రంగా మారింది. వీధికుక్కల అరుపులను చూసిన భక్తులు జంకుతున్నారు. ఉన్నతాధికారులు సందర్శించి పూజారి పనితీరును పరిశీలించి, వీధికుక్కల బెడద నుంచి కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

భయపెట్టిస్తున్న శునకాలు



శంభునిగుడిలో దర్శనానికి వెళ్తే ఆలయ ప్రధాన ద్వారం వద్ద కుక్కల గుంపు కూర్చొని ఉన్నాయి. బిగ్గరగా అరుస్తు కరుస్తున్నాయి. అరుపులను చూసి భయంతో దర్శనానికి చేసుకోలేక గుడి బయటనే స్వామికి దండం పెట్టుకుని బయల్దేరాము. సంబంధిత అధికారులు వీధికుక్కలను పట్టించి సంరక్షణ కేంద్రానికి పంపించాలి.

– బోరిగం నాగరాజు, భక్తుడు

గణనాథునికి ప్రత్యేక పూజలు



రామన్నపేట : 151 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తున్న అసోసియేషన్ బాధ్యులు



హన్మకొండ చౌరస్తా : గణనాథుడికి సమర్పించిన 108 రకాల నైవేద్యాలతో భక్తులు

సాక్షి,నెట్‌వర్క్ : గణపతి నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఏడో రోజుకు చేరాయి. గణపతిని శ్వేతార్క గణపతిగా అలంకరించి పూజలు నిర్వహించారు. రుద్రేశ్వ రా లయం ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో అర్చకులు మణికంఠ శర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్‌శర్మ రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం, మూలగణపతికి ప్రాచీన కో నేరు నీటితో జలాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. పలు చోట్ల గణపతికి నైవేద్యాలు సమర్పించి కుంకుమార్చనలు చేశారు. అనంతరం వివధ మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.



ప్రశాంత్‌నగర్‌లో గణేశున్ని నిమజ్జనానికి తరలిస్తున్న కమిటీ సభ్యులు



హన్మకొండ కల్చరల్ : వేయిస్తంభాల ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ బృందం



కాజీపేట : లక్ష గరికలతో శ్వేతార్కుడు



హన్మకొండ : హోమం నిర్వహిస్తున్న హనుమకొండ గాంధీనగర్ వాసులు



గౌరి కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

క్షేత్రస్థాయిలో కమిషనర్ తనిఖీ



వరంగల్ అర్బన్ : వరంగల్ అండర్ రైల్వేగేట్ 41, 42 డివిజన్లలోని కాలనీల్లో గ్రేటర్ వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి మంగళవారం ఉదయం పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. అక్కడక్కడ పేరుకపోయిన పారిశుద్ధ్యం, డ్రెయినేజీల్లో స్తంభించిన వ్యర్థాలపై ఆమె ప్రజారోగ్యం సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య లోపాలపై స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే హన్మకొండ 7వ డివిజన్‌లో డ్రెయిన్లు నాలాల స్థితి గతులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, సీఎంహెచ్‌ఓ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ రాజేష్, ఈఈ, డీఈ ఉన్నారు.

రైల్వే డీఆర్‌ఎంను కలిసిన మజ్దూర్ యూనియన్ నేతలు

కాజీపేట రూరల్ : సికింద్రాబాద్ డివిజన్‌లో వివిధ రైల్వే స్టేషన్‌లలోపలు విభాగాల్లో పని చేస్తున్న రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం సికింద్రాబాద్‌లో రైల్వే డీఆర్‌ఎం గోపాలకృష్ణన్‌ను రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కలిసి కోరినట్లు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఖాజాబాబా, పి.రవీందర్‌లు తెలిపారు. కలిసిన యూనియన్ అసిస్టెంట్ డివిజన్ సెక్రటరీ, సీసీఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, జోనల్ వర్కింగ్ కమిటి సభ్యులు ఉన్నారు.

ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

న్యూశాయంపేట : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వరంగల్ డీఆర్‌ఓ విజయలక్ష్మికి ఏబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు.

సంక్షిప్త సమాచారం

పాశ్చాత్య సంస్కృతిని వీడాలి



వరంగల్ చౌరస్తా : పాశ్చాత్య విష సంస్కృతిని వీడాలని ఐక్య ప్రజానాట్యమండలి(యూపీఎన్‌ఎం) రాష్ట్ర అధ్యక్షుడు మైదంశెట్టి రమేష్, ప్రధానకార్యదర్శి కన్నం వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వరంగల్ అండర్‌బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో చిర్ర రాజేష్ కన్నా అధ్యక్షతన జరిగిన ఐక్య ప్రజానాట్యమండలి ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొత్తకొండ రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా చిర్ర రాజేష్‌కన్నా, ఉపాధ్యక్షులుగా రవి, సహాయ కార్యదర్శులుగా అనిల్, సురేష్, జగపతి, కోశాధికారిగా హంసారెడ్డిని ఎన్నుకున్నారు.

ఆన్‌లైన్ పనికి మినహాయింపు ఇవ్వాలి

హన్మకొండ అర్బన్ : ఏఎన్‌ఎంలకు ఎన్‌సీడీ ప్రోగ్రాంలో ఆన్‌లైన్ పనికి మినహాయింపు ఇవ్వాలని ఏఎన్‌ఎంలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. గాయత్రినగర్, అన్నారి ట్రస్టు, వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

కాజీపేట : గ్రేటర్‌లోని 63వ డివిజన్ బాపూజీనగర్ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ ఆవరణలో మంగళవారం తడి, పొడి చెత్త వేరు చేయడంపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ ప్రారంభించారు. బల్దియా అధికారులు తీసుకున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులు–నివారణ చర్యలపై కళాకారులు ఆట, పాటలతో అవగాహన కల్పించారు.

మత్తు పదార్థాలపై ..

మడికొండ: సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో పోలీసు కళా బృందంచే మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కళా బృందం నాటికల ద్వారా మత్తు పదార్థాలను వినియోగిస్తే ఏ విధంగా జీవితం నాశనం అవుతుందో చూపించారు. చదువుకునే రోజుల్లో చదువుపై దృష్టి సారించాలని ఇన్‌స్పెక్టర్ కిషన్ అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వరంగల్ చౌరస్తా : వరంగల్ ఆర్‌ఎస్‌టీ రోడ్డులోని పట్టణ ఆర్యవైశ్య సంఘం భవన్‌లో మంగళవారం ఉన్నత విదేశీ విద్య కోసం యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్తున్న చౌడారపు సాయికిరణ్‌కు ఆర్థిక సాయం అందచేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు విద్యార్థినిని సన్మానించి రూ.10,116 నగదును అందచేశారు.

ఖిలా వరంగల్ : వరంగల్ ఎస్‌ఆర్‌ఆర్ తోటకు చెందిన వరికుప్పల యాదగిరి–సునిత ఇల్లు మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయారు. కట్టుబట్టలే తప్ప అన్ని కాలిబూడిదయ్యాయి. కార్పొరేటర్ ఆర్థికసాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు.

పెనాల్టీలు లేకుండా లైసెన్సులు జారీ చేయాలి



ఖిలా వరంగల్ : ట్రాలీ డ్రైవర్స్ కార్మికులకు పెనాల్టీలు లేకుండా లైసెన్సులు జారీ చేయాలని ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, సంచు జగదీశ్వర్, ఎండి మహబూబ్ పాషాలు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ వరంగల్ ఆర్టీఏ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆటో ట్రాలీ యూని యన్ కా ర్మికుల ఆధ్వర్యంలో రత్నం నేతృత్వంలో ట్రాలీ ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు.

ఆటోడ్రైవర్‌కు గాయాలు

మామునూరు : వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై బొల్లికుంట క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. పర్వతగిరికి చెందిన డ్రైవర్ బర్ల అజయ్ సొంత పనిమీద ఆటోలో మంగళవారం తెల్లవారుజామున వరంగల్ వైపు బయల్దేరాడు. ఈక్రమంలో ఖమ్మం జాతీయ రహదారిపై బొల్లికుంట క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుపై ఆగిన లారీని అతివేగంగా ఆటో ఢీకొట్టింది. ఈఘటనలో ఆటో డ్రైవర్ అజయ్‌కి తీవ్రగాయాలు కాగా 108 వాహన సిబ్బంది ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

కేయూలో తీజ్ ఉత్సవం ప్రారంభం

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో గోర్ బంజారా తీజ్ ఉత్సవాన్ని నిర్వహించుకునేందుకు ఉపక్రమించారు. మంగళవారం రాత్రి బంజార గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు, ఆచార్యులు తీజ్ ఉత్సవానికి సంబంధించి ప్రక్రియను ఉత్సాహంగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం డీన్స్ ఆఫీస్ ఎదురుగా ఉన్న స్థలంలో ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, మాజీ ఎంపీ అజ్మీరాసీతారాంనాయక్‌లు పాల్గొని ఉత్సవానికి సంబంధించిన పూజ ప్రక్రియను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. బంజారా కొలువైన దేవతలైన దండి మేరమాయాడి, సంత్ సేవాలాల్ మహారాజ్ పేరు మీద కూడా రెండు టేకాకు డొప్పలలో నానపెట్టిన గోధుమలు వేస్తారు. పచ్చగా మొలకలు వస్తాయి. తర్వాత 9వ రోజు సాయంత్రం తీజ్ బుట్టలు ఎత్తుకొని ఆటపాటలతో తీజ్ ఉత్సవాలను నిర్వహించి చెరువులో నిమజ్జనం చేస్తారని తెలిపారు.

మాధవీలతను కలిసిన కార్పొరేటర్

వరంగల్ చౌరస్తా : వరంగల్ నగరానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు మాధవిలతను మంగళవారం పిన్నావారి వీధిలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, నవీన్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.

దరఖాస్తు చేసుకోవాలి

హసన్‌పర్తి: ప్రతీ పాఠశాల 'స్వచ్ఛ ఏవం హరిత పాఠశాల రేటింగ్'కు దరఖాస్తు చేసుకో వాలని ఎంఈఓ ఎ.శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ సెమినార్ హాల్‌లో నిర్వహించా రు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాల నుంచి కనీసం ఐదుగురు చొ ప్పున విద్యార్థులను ఇన్‌స్పైర్‌కు నామినేషన్లకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఎల్లాపురం పాఠశాల హెచ్‌ఎం పుల్లా సంపత్, కోమటిపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు నరేష్‌స్వామిలు రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు.

ఎంఈఓను కలిసిన వడుప్సా నాయకులు

రామన్నపేట : వరంగల్ ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్. వెంకటేశ్వర్‌రావును మట్టెవాడలోని ఎంఈఓ కార్యాలయంలో వడుప్సా జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వడుప్సా వరంగల్ జోన్ అధ్యక్షుడు కూచన క్రాంతికుమార్, జిల్లా సలహాదారులు చక్రపాణి, జిల్లా అకాడమిక్ కన్వీనర్ రాజు, జోన్ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మోహన్ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్



హన్మకొండ : వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళ్యాణ్



హన్మకొండ కల్చరల్: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అర్చకులు, అర్చక ఉద్యోగులు

హన్మకొండ: సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని వైఎస్‌ఆర్ సీపీ నాయకుడు మునిగాల కల్యాణ్ రాజు అన్నారు. మంగళవారం హనుమకొండ సర్క్యూట్ హౌజ్‌లోని స్వగృహంలో వైఎస్‌ఆర్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్‌ఆర్ చిత్రపటానికి నాయకులు, వైఎస్ అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు, అభిమానులు విలియం, రఘు, భద్రయ్య, రమేష్, మనోహర్, దేవేందర్ పాల్గొనారు.

మడికొండ : మడికొండ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 64వ, 46వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, నాగరాజు, మాజీ కార్పొరేటర్ తొట్లరా జుయాదవ్, అమర్‌నాథ్, లింగమూర్తి, దువ్వ విజ య్, కుమారస్వామి, బిల్లా రవీందర్, పల్లపు అర్జున్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ చౌరస్తా : వరంగల్ అండర్ బ్రిడ్జి ఎల్‌బీఆర్ నగర్‌లో మంగళవారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాజర్, సదానందం, ఠాగూర్ ,భజరంగ్ సింగ్, కొండ పటేల్ కాలనీ అధ్యక్షులు నాగరాజ్ పాల్గొన్నారు.

హన్మకొండ కల్చరల్ : మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ, ధూప దీప నైవేద్య అర్చక సంఘాల ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివా ళులర్పించారు. మంగళవారం వేయిస్తంభాల దే వాలయంలో ప్రాంగణంలోని కుడా గార్డెన్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మడికొండ చౌరస్తాలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వరంగల్ చౌరస్తా : ఎల్‌బీనగర్ నగర్‌లో వైఎస్‌ఆర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ప్రకాశ్

చంద్రబాబు తొత్తుగా సీఎం రేవంత్‌రెడ్డి



ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



హసన్‌పర్తి: రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

- కాళేశ్వరం తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ చౌరస్తా : ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంతర్ రెడ్డి తొత్తుగా మారి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విమర్శించారు. మంగళవారం వరంగల్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రాస్తారోకో

హసన్‌పర్తి: కాళేశ్వరంపై సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కరీంనగర్–హన్మకొండ ప్రధానరహదారిలోని అన్నాసాగరం క్రాస్ వద్ద మంగళవారం కార్యక్రమం నిర్వహించగా ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మహేష్‌గౌడ్, నాయకులు బండా సాగర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవికుమార్, రమేష్, విద్యాసాగర్, సురేష్, విజయ్, సుమన్, వెంకటేష్, పవన్‌కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమ నిర్మాణానికి 20 గుంటల స్థలం

- పరిశీలించిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు



స్థలాన్ని పరిశీలిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులతో తహసీల్దార్

కాజీపేట: మండలంలోని సోమిడి గ్రామ శివారులో ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమిని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సంక్షేమ శాఖకు కేటాయించారు. సోమిడిలో వృద్ధాశ్రమ స్థాపన నిమిత్తం వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశం మేరకు ప్రభుత్వ భూమిని అధికారులు అసైన్ చేశారు. ఈ స్థలంలో సకల సౌకర్యాలతో కూడిన వృద్ధాశ్రమం నిర్మించాలని రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు సంకల్పించారు. ఎమ్మెల్యే సూచన మేరకు స్థలం కేటాయింపు జరుగడంతో రెవెన్యూ అధికారులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్ బావుసింగ్, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలక మండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, డీసీపీఓ ప్రవీణ్‌కుమార్ సందర్శించి ఆశ్రమం నిర్మించడానికి ఉన్న అవకాశాలపై చర్చించారు.

అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ



ఖిలావరంగల్ పీఏసీఎస్ కార్యాలయం నుంచి యూరియా తీసుకెళ్తున్న రైతులు

కాజీపేట : కాజీపేట ప్రధాన రహదారిపై ఉన్న వినాయక సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో రైతులకు అవసరమైన యూరియాను మంగళవారం వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. మొదటి విడతగా 200 బస్తాలు దుకాణానికి రాగా రైతులు 500 మందికి పైగా రావడంతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. రైతులను ఏఓ సంతోష్ క్యూలో ఉంచి కూపన్లను జారీ చేశారు.

క్యూలో గంటలకొద్ది నిరీక్షణ

ఖిలా వరంగల్ : వరంగల్–ఖమ్మం రోడ్డులోని ఖిలావరంగల్ పీఏసీఎస్ భవనం వద్ద మంగళవారం ఉదయాన్నే బారులుదీరారు. క్యూలో నిరీక్షిస్తూ రైతులు అవస్థలు పడ్డారు. దీంతో పంపిణీ పీఏసీఎస్ గోదాం ప్రాంగణం రైతులతో కిక్కిరిసింది. 444 యూరియా బస్తాలను రైతుకు రెండేసి బస్తాలను పంపిణీ చేశారు.

ఫలితాలు విడుదల చేయాలి

కేయూ క్యాంపస్ : అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా మార్పులు తీసుకురావాలని విద్యార్థులకు పరీక్షల ఫలితాలను త్వరగా వచ్చేలా చూడాలని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఇతర బాధ్యులు మంగళవారం ఇటీవల బాధ్యతలను చేపట్టిన అదనపు పరీక్షల నియంత్రణాధికారి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్వాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.